క్లుప్తంగా

పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి


సెగ్రిగేషన్ షెడ్డును పరిశీలిస్తున్న అధికారులు

హుజూరాబాద్‌రూరల్: గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని రాంపూర్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామ శివారులో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్డును పరిశీలించి మాట్లాడారు. తడి,పొడి చెత్తను వేరు చేయాలని, తడి, పొడి చెత్తపై రోజూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో పారిశుధ్య నిర్వహణ మెరుగుపరచాలన్నారు. అనంతరం జీపీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ సురేందర్, సర్పంచ్ మనోహర్, జీపీ కార్యదర్శి జయేందర్ తదితరులున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



హుజూరాబాద్: పట్టణంలోని అంబేడ్కర్ చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పాదయాత్ర పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం 7న మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్‌లో పాదయాత్ర ప్రారంభిస్తున్నామని తెలిపారు. రిజర్వేషన్ల కోసం ముప్పై ఏళ్లుగా పోరాడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, పాదయాత్ర ద్వారా ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రం, రత్నం, డాక్టర్ తడికమళ్ల శేఖర్, మేకల మల్లేష్, రేణిగుంట సాగర్, తునికి వసంత్, దేవనూరి రవీందర్, ఎర్ర ఆదిత్య, మొలుగు శ్రీధర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ కవిత

రామడుగు: మండల కేంద్రంలో మండల పరిషత్ ప్రత్యేక నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఎంపీపీ కలిగేటి కవితలక్ష్మణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తిరుమల, ఉపసర్పంచ్ రాజేంద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం


విరాళం అందజేస్తున్న శ్రీనాథ్‌రెడ్డి

గన్నేరువరం: మండలంలోని జంగపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీమార్కండేయా ఆలయానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, చొక్కారావుపల్లె ఉప సర్పంచ్ అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి రూ. 11, 016 పద్మాశాలీ కుల పెద్దలకు శుక్రవారం ఆలయంలో అందజేశారు. కార్యక్రమంలోకేశవులు, భూశంకర్, చంద్రమౌళి, ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు తాండూరి వంశీకృష్ణరెడ్డి,, వరుకోలు వెంకట్, పరిపూర్ణచారి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చొప్పదండి: మండలంలోని రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.30 వేల విలువగల 200 లీటర్ల వాటర్ ప్యూరిఫైడ్ యంత్రాన్ని గ్రామానికి చెందిన చల్లూరి శారద గంగాధర్ శుక్రవారం అందజేసి ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం. లచ్చయ్య, విద్యా కమిటీ చైర్మన్ దీకొండ సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల సాధన ధ్యేయం

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గోపాల్‌రావుపేట ప్రధాన చౌరస్తాలో శుక్రవారం గ్రామస్తులు దీక్ష చేపట్టారు. ప్రభుత్వం తక్షణం మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో వంటావార్పు నిర్వహించి అన్నదానం చేశారు. కార్యక్రమంలో పలువురు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

చిగురుమామిడి ఎస్సైగా బి.రాజేశ్

చిగురుమామిడి: చిగురుమామిడి ఎస్సైగా బి.రాజేశ్ శుక్రవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి జిల్లా గాంధారి పీఎస్ నుంచి మార్చి 18న సామల రాజేశ్ చిగురుమామిడికి వచ్చారు. ఇక్కడి ఎస్సై దాస సుధాకర్ గాంధారికి వెళ్లారు. ఎస్. రాజేశ్ బదిలీకి కారణం రాజకీయం, నాయకులు, మహిళలు, స్టేషన్‌కు వచ్చే బాధితులతో దురుసుగా ప్రవర్తించారని ఆరోపణలు. తక్కువ సమయంలో సామల రాజేశ్ బదిలీ కావడం ఇదే ప్రథమం.

ఏటా తప్పని తిప్పలు

- మత్తడి నీటికి తెగిపోతున్న రోడ్డు
- మిరుప చెరువు నుంచి పొలాల వద్దకు వెళ్లడానికి ఇబ్బందులు
- వంతెన నిర్మించాలని డిమాండ్



చొప్పదండి: మండలంలోని ఆర్నకొండ మిరుప చెరువు కట్ట నుంచి పొలాలకు వెళ్లే దారి మధ్యలో ఉన్న మత్తడి వరదకాలువ ఏటా తెగిపోతున్నా వంతెన నిర్మించడం లేదని స్థానిక రైతులు వాపోతున్నారు. వర్షాకాలం అనంతరం పైపులు వేసి మట్టిపోసి తాత్కాలికంగా ట్రాక్టర్లు, ఇతర వాహనాల రాకపోకలు సాగేలా సరి పెడుతున్నారు. మళ్లీ వర్షాలు కురువగానే మట్టి కొట్టుకుపోతుండటంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చెరువు నుంచి మత్తడి నీరు పారుతుండటం, దారి మరమ్మతులు లేక సమీప పొలాలు, మామిడి తోటలకు వెళ్లే రైతులు సతమతమవుతున్నారు.

తాత్కాలిక మరమ్మతులు

ఏటా వర్షాకాలంలో చెరువు నుంచి నీటి ఉధృతి పెరుగుతున్న సమయంలో రైతుల కోసం వేసిన దారి కోతకు గురవుతోంది. దీంతో చెరువు మత్తడి దూకిన సమయంలో నీరు ప్రవహించినన్ని రోజులు దారి గుండా ప్రయాణం చేయడానికి రైతులు జంకుతున్నారు. తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నా ప్రయోజనం చేకూరడం లేదు. సిమెంట్ పైపులు వేసి పైనుంచి మట్టి పోస్తున్నా వర్షం నీటికి మట్టి కొట్టుకుపోతోంది.

అధికారులు స్పందించాలి



మిరుప చెరువు నుంచి వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతుల బాధలపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి. ప్రతి సంవత్సరం మట్టి కోతకు గురవుతుండటంతో ఇబ్బంది పడుతున్నాం. తాత్కాలిక మరమ్మతులతో ప్రయోజనం లేదు. సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలి.

– సింగిరెడ్డి భూంరెడ్డి, రైతు, ఆర్నకొండ

వంతెన నిర్మించాలి



అధికారులు స్పందించి లోలెవల్ లేదా హైలెవల్ వంతెన నిర్మించాలి. వర్షాలు కురిసినప్పుడు మట్టి కొట్టుకుపోతుండటంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. ప్రతి వర్షాకాలంలో రైతులు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వంతెన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి.

– బందారి వెంకటేశ్, రైతు, ఆర్నకొండ

నిరుపేదలకు అండగా బీఆర్ఎస్

జమ్మికుంట: నిరుపేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సైదాబాద్ గ్రామంలో లబ్ధిదారులకు నివేశన స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఇరవై ఏళ్లు ఎమ్మెల్యేగా, ఎనిమిదేళ్లు మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరాంశ్యామ్, సర్పంచ్ శైలజ, తహసీల్దార్ రజని, ఆర్ఐలు సంతోష్, తిరుపతి నాయకులున్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని వివిధ వార్డుల్లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కౌశిక్‌రెడ్డి ఇళ్లకు వెళ్లి అందజేశారు. సీఎం కేసీఆర్‌ను తిరిగి మూడోసారి గెలిపించాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక, కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, కుమారస్వామి, ముత్యం రాజు,తిరుమలరెడ్డి, సుశీల, లావణ్య, ఇమ్రాన్ పాల్గొన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాలలో సీఎం అల్పాహార పథకాన్ని కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, ఎంపీపీ రాణి, మున్సిపల్ ఎంపీడీవో జయశ్రీ, తహసీల్దార్ విజయ్‌కుమార్, కమిషనర్ సమ్మయ్య, ఎంఈవో నరసింహారెడ్డి, కౌన్సిలర్లు లావణ్య, రమాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పీవీ జిల్లా ఏర్పాటు చేయాలని ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

హుజూరాబాద్: హుజూరాబాద్ కేంద్రంగా పీవీ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం పట్టణంలో పీవీ జిల్లా సాధన సమితి జేఏసీ ఆధ్వర్యంలో వాకర్స్ ర్యాలీ నిర్వహించారు. సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం హుజురాబాద్ కేంద్రంగా 13 మండలాలతో పీవీ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరారు. రాజకీయాలకతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. 7న మానవహారం కార్యక్రమానికి ప్రజలు, మేధావులు, రచయితలు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సమితి జేఏసీ నాయకులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు ఈశ్వర్ రెడ్డి, రాజు, రత్నం, జనార్ధన్, శ్రీనివాస్ గౌడ్, సతీష్, కొత్తూరు రమేష్, వెంకటప్రసాద్, వెంకట్రాజం, భీమోజు సదానందం, తాళ్లపల్లి రమేష్ గౌడ్, జమదగ్ని, కొలిపాక సారయ్య, ప్రతాప రమేష్,గోవర్ధన్, డాక్టర్ ఐలయ్య, శ్రీనివాస్ రెడ్డి, డిష్ రమేష్ తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

మానకొండూర్: నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మండలంలోని చెంజర్ల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని చెంజర్ల, పెద్దూర్‌పల్లి, ఖాదర్‌గూడెం, ఈదులగట్టెపల్లి, అన్నారం లలితాపూర్ గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని చెంజర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ రమేష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అంతరాయం ఉంటుంద ని వినియోగదారులు సహకరించాలని కోరారు

ఆశీర్వదించండి మరింత అభివృద్ధి

- చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్


విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న ఎమ్మెల్యే

రామడుగు: చొప్పదండి ఎమ్మెల్యేగా మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని షానగర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం సాయంత్రం గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడిగ్ పత్రాలు, కల్యాణలక్ష్మి చెక్కులు, బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ పేదల సంక్షేమ ధ్యేయంగా పథకాలు అమలుచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కవిత, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, కొక్కెరకుంట సహకార సంఘం చైర్మన్ మురళీకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కిష్టారెడ్డి, ఎంపీడీవో భాస్కర్‌రావు, తహసీల్దార్ భాస్కర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు

గంగాధర: ప్రభుత్వం విద్యార్థులకు మంచి విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అల్పాహార పథకాన్ని ఎమ్మెల్యే గంగాధరలో ప్రారంభించారు. సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని సూచించారు. ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నభోజనం, ఉదయం అల్పాహారం అందిస్తుందన్నారు. మనఊరు మనబడితో పాఠశాలల్లో సమస్యలు పరిష్కారమవుతున్నాయని, అన్నిసౌకర్యాలతో గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని 33 గ్రామాల్లోని గృహలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రొసీడింగులు అందజేశారు. పథకం ద్వారా మొదటి విడతలో 777 మందిని ఎంపిక చేశారు. పథకం ద్వారా దశలవారీగా అర్హులను ఎంపిక చేస్తామన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ


చీరలు పంపిణీ చేస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు


చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ పావని

జమ్మికుంట: పట్టణంలోని పలువార్డుల్లో బతుకమ్మ చీరలను మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు శుక్రవారం పంపిణీ చేశారు. మున్సిపల్ పరిధి కొత్తపల్లిలో మన్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, కౌన్సిలర్లు రాధసదానందం, స్వరూపశ్రీహరి, మోత్కులగూడెంలో పీఏసీఎస్ చైర్మన్ సంపత్, కౌన్సిలర్లు శ్రీలత, రాము, కళావతి, విజయలక్ష్మి చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా వార్డు ఆర్పీలు, మహిళలు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. మహిళలకు సర్పంచ్ కానగోని నిరోష, ఎంపీటీసీ రావుల అనిత చీరలు అందజేశారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పావనివెంకటేశ్, తహసీల్దార్ రాణి మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. పావని మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆడబిడ్డలకు పెద్దన్నగా బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఐలయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడురాజిరెడ్డి, ఎంపీటీసీ విజయకుమార్, సర్పంచ్ శ్రీలత సురేందర్‌రెడ్డి, జిల్లెల తిరుపతిరెడ్డి, ఎక్కటి సంజీవరెడ్డి, తెడ్ల ఓదెలు, మూడెత్తుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: బీఆర్ఎస్ సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ పార్టీని ఆశీర్వదించాలని ఎంపీపీ కొత్త వినీతరెడ్డి కోరారు. శుక్రవారం చిగురుమామిడిలోని రైతు వేదికలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, ఎంపీడీఓ నర్సయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు భేతి రాజిరెడ్డి, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యుడు సాంబారి కొంరయ్య, మండల కన్వీనర్ పెనుకుల తిరుపతి, ఆయా గ్రామాల సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్, సన్నీల్ల వెంకటేశం, బోయిని శ్రీనివాస్, ముప్పిడి వెంకటనర్సింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే సంక్షేమ పథకాలు అమలు

గంగాధర: రాష్ట్రంలో ప్రజాసంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని టీపీసీసీ అధికార ప్రతినిధి, చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని ర్యాలపల్లి, చర్లపల్లి(ఆర్) గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం గడపగడపకూ కాంగ్రెస్ నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. ఎమ్మెల్యే అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. నాయకులు మనోహర్, రాజిరెడ్డి, మల్లేశం, గంగన్న, సుధర్శన్,చక్రపాణి, భాస్కర్, వీరేశం, యగ్నేష్, అశోక్, కరుణాకర్,సాగర్, తిరుపతి, మహేందర్ పాల్గొన్నారు.

గన్నేరువరం: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలపై నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని ఏఐసీసీ కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. నిత్యం ప్రజల్లోని ఉండాలని సూచించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కార్యదర్శి సునిల్, ఎస్సీ, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అనిల్, మల్లేశం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు నర్సింహారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సంపత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కనుకయ్య, పాల్గొన్నారు.

శంకరపట్నం: ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని క్రిస్టోఫర్ తిలక్ అన్నారు. మండలంలోని మొలంగూర్ శివారులోని ఓ ఫంక్షన్ హాల్‌లో పార్టీ మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఆరుగ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. పథకాలను భూత్‌స్థాయి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకవెళ్లాలని దిశానిర్దేశం చేశారు. డీసీసీ అధ్యక్షుడు సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బస్వయ్య, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఎల్ గౌడ్, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం


నియామకపత్రం అందజేస్తున్న శంకర్

గన్నేరువరం: బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులుగా తాళ్లపల్లి పర్శరాములు, వీరగోని వెంకటేష్, కార్యదర్శిగా బుర్ర శ్రీనివాస్‌గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా గడ్డం సుమిత్‌రెడ్డి నియామకమయ్యారు. ఈమేరకు మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం గన్నేరువరంలో నియామకపత్రాలను అందజేశారు. ప్రజలు, రైతుల సమస్యలపై పోరాటం చేస్తూ, పార్టీ పటిష్టతకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి

ఇల్లందకుంట: యువత క్రీడల్లో రాణించాలని ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల యువతకు క్రికెట్, వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం గ్రామాలలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేసిందని యువత సద్వినియోగంచేసుకోవాలని కోరారు.

సెంట్రల్ లైటింగ్ ప్రారంభం



లైటింగ్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్,ఎంపీటీసీ

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం సెంట్రల్ లైటింగ్‌ను సర్పంచ్ కానగోని నిరోషాకిరణ్ ప్రారంభించారు. జిల్లా పరిషత్ నిధులతో నిర్మించామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అనిత, వార్డు సభ్యులు రమ్య, శ్రీనివాస్, రమాదేవి, మిడివెల్లి శైలజ, మాడుగుల సురేష్, సంఘాల జ్యోతి, నిమ్మల వెంకటేష్, బోళ్ల కరుణాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరుగురి బైండోవర్

జమ్మికుంట: పట్టణం, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఆరుగురిని శుక్రవారం తహసీల్దార్ రజని ఎదుట బైండోవర్ చేశామని పట్టణ సీఐ బార్పటి రమేశ్ తెలిపారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఓరుగంటి శ్రీనివాస్‌రావు, పొరండ్ల రమేష్, లోకిని ప్రవీణ్, చేకూరి రాజు, పావుశెట్టి రమేష్, పెరుగు శ్రీనివాస్‌లపై బైండోవర్ కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట హాజరు పరిచామని సీఐ తెలిపారు.

ఈ కేవైసీకి డబ్బులు వసూల్


ఫిర్యాదు చేస్తున్న లబ్ధిదారులు

గన్నేరువరం: ఈ కేవైసీ అక్రమార్కులకు వరంగా మారింది. దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు రేషన్ డీలర్లు లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. మండల కేంద్రంలో మూడు రేషన్ షాపులు ఉండగా ఓ ఒక రేషన్ షాపు డీలర్ శుక్రవారం లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ ఈ కేవైసీకి ఒక్కొక్కరి నుంచి పది రూపాయలు తీసుకుంటున్నారని లబ్ధిదారులు తహసీల్దార్ భిక్షపతికి పిర్యాదు చేశారు. తహసీల్దార్ ఆదేశాలతో ఆర్ఐ రజినీష్ సంబంధిత రేషన్‌షాపులో విచారణ చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని వెల్లడించారు. ఈ కేవైసీకి ఎలాంటి రుసుం వసూలు చేయొద్దని, ఇలాంటి వాటిపై లబ్ధిదారులు నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

అభివృద్ధిలో రాష్ట్రం ఆదర్శం

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్


ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

తిమ్మాపూర్: అభివృద్ధిలో తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని, ఉమ్మడి జిల్లాలో పర్లపల్లి గ్రామం అభివృద్ధికి కేరాఫ్‌గా నిలిచిందని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. పర్లపల్లిలో జీపీ భవనంతో పాటు పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన, పారంభోత్సవం చేశారు. తెలంగాణ వచ్చాక తిమ్మాపూర్ మండలంలో రెండు పంటలు సమృద్ధిగా పండుతున్నాయన్నారు. ఇతర రాష్ట్రాల కూలీలు వలస వస్తున్నారని, కేసీఆర్ కృషితో రాష్ట్రం సస్యశ్యామలమైందని, కాంగ్రెస్ గ్యారంటీలను నమ్మొద్దన్నారు. లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భారతిరెడ్డి, బీఆర్ఎస్ ఎల్పీ కార్యదర్శి రమేష్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీరామకృష్ణారావు, మండల అధ్యక్షుడు రమేశ్, సర్పంచు సంఘం అధ్యక్షుడు ఇనుకొండ జితేందర్‌రెడ్డి, రాష్ట నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఎంపీటీసీ సంపత్ రెడ్డి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మానకొండూర్: మానకొండూర్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే సీఎం అల్పాహార పథకాన్ని సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. అల్పాహార పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని సుడా చైర్మన్ అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శేఖర్ గౌడ్, ఎంపీపీ సులోచన, సర్పంచ్ పృథ్వీరాజ్, ఎంపీటసీలు, ఉప సర్పంచ్, హెచ్ఎం జ్యోతి, మండల విద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కోడిపిల్లలు పంపిణీ



చిగురుమామిడి: మండలంలోని రామంచ గ్రామంలో ఎస్సీ కుటుంబాలకు ఉచితంగా కోడిపిల్లలను పంపిణీ చేశారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పథకం కింద 2023–24 సంవత్సరానికి 100 ఎస్సీ కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఇందులో భాగంగానే కోడిపిల్లలను పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో మేకలు, వర్మీకంపోస్టు, వ్యవసాయ పరికరాలు స్ప్రేయర్లు, డ్రమ్‌సీడర్లు, పంపిణీ చేస్తామని శాస్త్రవేత్త డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మాధవి తిరుపతి, ఉపసర్పంచ్ ఒంటెల కిషన్‌రెడ్డి, రైతు బంధు కోఆర్డినేటర్ సిద్దెంకి రాజమల్లు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల నిరాహార దీక్ష


నిరాహార దీక్షలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు

చిగురుమామిడి: అర్హులకే గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం సీపీఐ నాయకులు, కార్యకర్తలు నిరాహార దీక్ష చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ అందె స్వామి మాట్లాడుతూ... గ్రామసభల ద్వారా అర్హులను గుర్తించాలని, పార్టీలకు అతీతంగా దళితబంధు ఇవ్వాలని కోరారు. నిరాహార దీక్షలో సీపీఐ మండల కార్యదర్శి లక్ష్మారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్, సీతారాంపూర్ సర్పంచ్ బాపురెడ్డి, నాయకులు లక్ష్మి, శ్రీధర్‌రెడ్డి, రాజయ్య, సత్యనారాయణ, అంజవ్వ, చంద్రయ్య, సంపత్ పాల్గొన్నారు.

లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయొద్దు

గన్నేరువరం: రేషన్‌కార్డు లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయకుండా సమయపాలన పాటించాలని తహసీల్దార్ భిక్షపతి తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రేషన్ షాపులకు సంబంధించిన వైటింగ్ స్కేల్స్ (కాంటాలను) లీగల్ మెట్రోలజీ ఆధ్వర్యంలో చేపట్టిన స్టాంపింగ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ రజినీష్, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు బోడ ప్రతాప్‌రెడ్డి, డీలర్లు చింతల సంపత్, బిట్ల రమేశ్, శంకరాచారి, ఆంజనేయులు, ఈ పాస్ మెకానిక్ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతం



మానకొండూర్: అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్‌కు పునాదులని సీడీపీవో సబిత అన్నారు. మండలంలోని చెంజర్ల అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచ్ వేణుగోపాల్, ఎంపీటీసీ రేణుక, సూపర్‌వైజర్లు అరుణ, వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు జి. పల్లవి, జి. పద్మ, పాల్గొన్నారు.